విశాలాంధ్ర గోదావరి జిల్లా
కాకినాడ, తూర్పుగోదావరి, కోనసీమ

సెప్టెంబర్ 15,16 తేదీల్లో వ్య.కా.సం జిల్లా మహాసభలను జయప్రదం చేయండి

సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు

విశాలాంధ్ర - సామర్లకోట : సెప్టెంబరు 15, 16 తేదీలలో సామర్లకోటలో జరుగు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం కాకినాడ జిల్లా ప్రథమ మహాసభలను జయప్రదం చేయాలని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు పిలుపునిచ్చారు. గురువారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో

ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మికసంఘం జిల్లా విస్తృతస్థాయి సమావేశం పెద్ది రెడ్ల అర్జునరావు అధ్యక్షతన జరిగింది. ముఖ్య అతిథిగా పాల్గొన్న మధు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర మహాసభలు సెప్టెంబరు 25 నుండి 27 వరకు బాపట్లలో జరుగుతుందని అన్నారు. దేశంలో వ్యవసాయ సంక్షోభం ఉందని వ్యవసాయ కార్మికులకు గ్రామీణ ప్రాంతాలలో పనులు లేక పట్టణాలకు వలసలు పోతున్నారని నిరుద్యోగం పెరిగిపోతుందని అన్నారు. వామపక్షాల పోరాట ఫలితంగా ఏర్పడిన గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని కాపాడుకోవాలని అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యదర్శి కె.బోడకొండ, పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు పి.సత్యనారాయణ, పిల్లరఘు మడగల రమణ, పీతసాయిబాబా అల్లూరి భద్రం దూరంపూడి రాజు సప్ప సూరిబాబు, బర్ల లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ద్వారపూడి-మండపేట రోడ్డుకు గ్రీన్ సిగ్నల్

విశాలాంధ్ర - మండపేట : ద్వారపూడి మండపేట మెయిన్ రోడ్డు పనుల పునః ప్రారంభానికి గ్రీన్ సిగ్నల్ పడింది. ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు కృషి ఫలితంగా నిధులు విడుదల అయ్యాయి. ఈ రోడ్డులో ప్రజలు ప్రయాణికులు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక దృష్టి

సారించారు. అమరావతిలోని రోడ్లు భవనాల శాఖ అధికారులను కలిసి నిధులు విడుదల చేయిం చారు. దీంతో కాంట్రాక్టరుకు కబురు పంపి రోడ్డు పనులు సత్వరమే మొదలు పెట్టాలని ఆదేశించారు. ఈ నేపథ్యంలో ఆయన తాపేశ్వరం రోడ్డును సందర్శించారు. రోడ్డు పరిస్థితిని సమీక్షించి ఆర్ అండ్ బి అధికారులు, కాంట్రాక్టర్‌తో మాట్లాడారు. రేపటి నుంచి పనులు ప్రారంభించి యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేసి అప్పగించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ తోట మాట్లాడుతూ ఈ రోడ్డు విషయంలో జరిగిన జాప్యానికి చింతిస్తున్నానన్నారు. రోడ్డు బిల్లులు విడుదల చేయించానని రేపటి నుంచి పనులు ప్రారంభిస్తారని తెలిపారు. ఆలస్యం జరిగినప్పటికీ ఈ రోడ్డుకు శాశ్వత పరిష్కారం చూపించాలనే సదుద్దేశంతో ఉన్నట్టు చెప్పారు. పది కాలాల పాటు ఉండేలా పూర్తి నాణ్యతా ప్రమాణాలు పాటించి నిర్మాణం జరపాలని సూచించారు. ఇటీవల కురిసిన వర్షాలకు ప్రయాణికుల రాకపోకలను అనువుగా ఉండాలనే ఉద్దేశంతో ఎర్ర గ్రావెల్‌తో చదును చేయించామన్నారు. నిర్మించే రోడ్డుకు ఆ గ్రావెల్ అడ్డు తగిలితే పూర్తిగా తొలగించి పటిష్టంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఆర్ అండ్ బి డిఈ రాజేంద్ర, ఏఈ సూర్యనారాయణ, రోడ్డు కాంట్రాక్టర్ సుధాకర్, ఎంపీపీ వుండమట్ల వాసు, బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ మీగడ శ్రీనివాస్, వడ్లమూరు ఎంపీటీసీ పలివెల మధు, వైసీపీ నాయకులు కొప్పిరెడ్డి ప్రసాద్, నాగిరెడ్డి రాంబాబు, తిరుసూల శ్రీను, పోతుల ప్రసాద్, పోతుల రాంబాబు, మాచిరెడ్డి సురేష్, గ్రంథి సూరిబాబు, పాలినేటి సత్యనారాయణ, సంగిశెట్టి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

వైఎస్ షర్మిల వస్తానంటే సాదరంగా స్వాగతిస్తాం

విశాలాంధ్ర - పిఠాపురం : పిఠాపురం మాజీ మున్సిపల్ చైర్మన్ డాక్టర్ ఎస్ఎస్ఆర్ మూర్తి అనారోగ్య కారణాల రీత్యా పిఠాపురంలో ఇంటి వద్దనే విశ్రాంతి తీసుకుంటున్నారు. విషయం తెలుసుకున్న మాజీ కేంద్రమంత్రి పల్లం రాజు డాక్టర్ ఎస్ఎస్ఆర్ మూర్తిని పరామర్శిం చారు. ఆయన ఆరోగ్య పరిస్థితిని పల్లంరాజు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పల్లంరాజు మీడియాతో మాట్లా డుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి కుటుంబం అంటే తనకు ఎంతో అభిమానం అని వైఎస్ షర్మిల కాంగ్రెస్ పార్టీలోకి వస్తానంటే సాదరంగా స్వాగతం పలుకుతానని మాజీ

కేంద్ర రక్షణ శాఖ మంత్రి మల్లిపూడి పల్లంరాజు అన్నారు. ఈ కార్యక్రమంలో మల్లిపూడి రాంబాబు, పిఠాపురం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మేడిది శ్రీనివాసరావు, లక్ష్మణ్ ప్రసాద్, రామజోగి, లక్ష్మణ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

ఏ పూజకైనా ఉచితమే !

విశాలాంధ్ర - జగ్గంపేట : ప్రకృతిలో లభించే పూజా సామగ్రిని విక్రయించి డబ్బులు చేసుకునే ఈ రోజుల్లో కూడా అతను ఆ పూజా సామగ్రిని ప్రతి ఇంటికి తీసుకెళ్లి ఉచితంగా అందిస్తున్నాడు. అతను సంపన్నుడు కాకున్న పూజలు చేసుకునేవారికి ఉచితంగా అందించాలన్నదే అతని తపన. అతను దైవ సేవగానే భావిస్తాడు. అతనే జగ్గంపేట శెట్టి బలిజిపేటలోని గోపాల్ నగర్‌కు చెందిన పాలిక అప్పారావు. దైవ కార్యక్రమం ఏదైనా అతను సహాయం చేసేందుకు ముందుంటాడు. ఏదైనా పండగ వచ్చిందంటే ఆ పండుగకు కావలసిన ప్రకృతి పూజా పత్రిలను ఉచితంగా అందిస్తాడు. రోజు కూలి చేసుకుని కుటుంబాన్ని పోషించుకుంటూ, దైవ కార్యక్రమాలకు సేవ చేస్తుంటాడు. హిందువుల పండుగల్లో ఇళ్ల వద్ద పూజలు చేసుకుంటారు. ఆ పూజకు అవసరమయ్యే పత్రిలను కొంతమంది పొలాల్లోకి వెళ్లి తెచ్చుకుంటారు. అలా వెళ్లలేని వారు బయట కొనుగోలు చేసుకుంటారు. అలా బయట కొనుగోలు చేసుకునే వారికోసం అతను ఒక ఆలోచన చేశాడు. తానే స్వయంగా పొలాల్లోకి వెళ్లి పత్రులను తీసుకువచ్చి ఎవరికి అవసరమో వారికి ఉచితంగా అందించే కార్యక్రమాన్ని గత కొన్నేళ్ల క్రితం ప్రారంభించాడు. ఇలా ప్రారంభించిన అతను ఏ పూజకు ఏమి అవసరమవుతాయో అవన్నీ అందించే కార్యక్రమం చేస్తున్నాడు. దానిలో భాగంగా శ్రావణ శుక్రవారం సందర్భంగా పూజా పత్రులను జగ్గంపేట పట్టణంలోని పలు కాలనీల్లోని వారికి గురువారం ఉచితంగా అందించాడు. ఇటువంటి సేవా చేస్తున్న అప్పారావును పలువురు అభినందించారు.

వైసీపీ నాయకుల వల్లే తేదేపాలో చేరిక

విశాలాంధ్ర - సామర్లకోట : సామర్లకోట మండలం పి వేమవరం గ్రామంలో గురువారం నిర్వహించిన మీడియా సమావేశంలో తాజాగా తెలుగుదేశం పార్టీలో చేరిన నాయకులు బుధ వారం జెడ్పీటీసీ అమృతా నరేష్‌లు

చేసిన ప్రకటనలను తీవ్రంగా ఖండించారు. 2009 నుంచి గ్రామంలో తామంతా వైసీపీలోనే ఉండి ఇప్పటి వరకు పార్టీకి సేవలు చేసినట్టు చెప్పారు. గ్రామంలో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర రెడ్డి మరణించిన తరువాత ఆయన విగ్రహాన్ని ఏర్పాటు చేసి అన్ని పార్టీ కార్యక్రమాలు నిర్వహించామన్నారు. జెడ్పీటీసీ టికెట్ పార్టీలో ఉండి కష్టపడిన వారికి కాకుండా పార్టీకి అన్యాయం చేసిన వారికి దొరబాబు ఇచ్చినందున పార్టీ నాయకులుగా ఉన్న తామంతా మనస్తాపానికి గురైనట్టు ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే స్థానిక ఎన్నికల్లో వైసీపీకి వ్యతిరేకంగా పనిచేయాల్సి వచ్చిందని ఆ కారణంగానే తామంతా తేదేపాలో చేరామన్నారు. ఈ సమావేశంలో నాయకులు వెంకన్న, ఏసుబాబు, బుజ్జి తదితరులు పాల్గొన్నారు.

వాకతిప్పలో గడపగడపకు వైయస్సార్

విశాలాంధ్ర - కపిలేశ్వరపురం : అంబేద్కర్ కోనసీమ జిల్లా కపిలేశ్వరపురం మండలం వాకతిప్ప గ్రామం విచ్చేసిన ఎమ్ఎల్‌సీ తోట త్రిమూర్తులుకు గ్రామ స్తులు అపూర్వ స్వాగతం పలికారు. స్థానిక సర్పంచ్ కొరిపిల్ల వెంకట నాగ స్రవంతి ఆధ్వర్యంలో

ఎమ్ఎల్‌సీ తోట గడప గడపకు వెళ్ళి సీఎం జగన్ మోహన్‌రెడ్డి పాలనలో లబ్ధి పొందిన వివరాలతో కూడిన కరపత్రాలు ఆయా కుటుంబాలకు అందచేశారు. నాలుగేళ్ల జగన్ పాలనలో ప్రతీ కుటుంబంనకు రెండు మూడు సంక్షేమ పథకాలతో లక్షలాది రూపాయలు లబ్ధి చేకూరిందని తోట తెలిపారు. 40లక్షల రూపాయిలతో నూతనంగా నిర్మించిన సచివాలయం భవనం, మైక్రో ఫిల్టర్ వాటర్ ప్లాంట్‌లను ప్రారంభించారు. తోట వెంట ఎంపీపీ మేడిశెట్టి సత్య వేణి దుర్గారావు, మండపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సిరివరపు శ్రీనివాసరావు, జెడ్పీటీసీ పుట్టపూడి అబ్బు తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్ల జవాబుదారీతనం ఉండాలి

సహాయ కలెక్టర్ యశ్వంత్ కుమార్

విశాలాంధ్ర-కొవ్వూరు : రాష్ట్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకుని ప్రభుత్వ ఆసుపత్రుల్లో మానవ వనరుల అభివృద్ధి, మౌలిక సదుపాయాలు కల్పించేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందని సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం కొవ్వూరులో ప్రైవేటు సమావేశ మందిరంలో వైద్య ఆరోగ్య సేవలు అందించే సామర్థ్యం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సహాయ కలెక్టర్ సి. యశ్వంత్ కుమార్‌రెడ్డి మాట్లాడుతూ, ప్రభుత్వ పరంగా అందిస్తున్న సేవలపై ప్రజల్లో నమ్మకం పెంచే బాధ్యత వైద్య ఆరోగ్య శాఖ సిబ్బందిపై ఉందని స్పష్టం చేశారు. ఎం ఎం ఆర్, ఐ ఎం ఆర్ మరణాలు సంభవించకుండా చూసే బాధ్యత

క్షేత్ర స్థాయి సిబ్బందిపై ఉందన్నారు. ఏ ఒక్క తల్లి గర్భం దాల్చడం వలన మరణించ కూడదు అనే సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా కొన్ని మార్గదర్శకాలను జారీ చేసిందని పేర్కొన్నారు. ఆశా వర్కర్లు, హెల్త్ వర్కర్స్ వారి క్లస్టర్ పరిధిలో ఉన్న ప్రతీ ఒక్క గర్భిణీ, బాలింత వివరాల, ఆరోగ్య రిపోర్ట్ ప్రకారం చికిత్స, మందులు వాడటం పై అవగాహన కల్పించడం అవసరం అన్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా కె. వేంకటేశ్వర రావు మాట్లాడుతూ బాలింతలకు హీమోగ్లోబిన్ స్థాయి మెరుగుపరచడానికి ప్రసవానంతర మహిళలకు ఎఫ్ సి ఎం ఇంజక్షన్ తప్పని సరి అన్నారు. తద్వారా వారిలో రక్తహీనత అరికట్టవచ్చునని తెలియ చేశారు. జిల్లా ఆసుపత్రుల సేవల సమన్వయకర్త డాక్టర్ ఎం. సనత్ కుమారి మాట్లాడుతూ ఎటువంటి మాతృ మరణాలు గర్భిణీ స్త్రీలలో, బాలింతలలో జరగకుండా వైద్య సిబ్బంది తగిన విధంగా మందులు తీసుకునేలా డోర్ టూ డోర్ వెళ్ళే సందర్భంలో వారి ఆరోగ్య స్థితి తెలుసుకోవడం చాలా అవసరం అన్నారు. అప్పుడే వారి ఆరోగ్యం స్థితి గురించి తెలుసుకుని సరైన పద్ధతిలో చికిత్స అందించ గలుగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు, ఆశా వర్కర్లు, ఏ ఎన్ఎంలు, వైద్య ,ఇతర అనుబంధ శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం కింద

జిల్లాలో రూ. 11.44 కోట్ల లబ్ధి

-కాకినాడ జిల్లా కలెక్టర్ కృతికా శుక్లా వెల్లడి

విశాలాంధ్ర - కాకినాడ : నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా కాకినాడ జిల్లాలో 8,877 మందికి రూ. 11.44 కోట్ల మేర లబ్ధి జరుగుతోందని జిల్లా కలెక్టర్ డా కృతికా శుక్లా తెలిపారు. వివిధ సంక్షేమ పథకాలకు

అర్హత ఉండి నిర్ణీత సమయంలో దరఖాస్తు చేసుకోలేకపోవడం, బ్యాంకు ఖాతా వివరాలు సరిగా లేకపోవడం తదితర కారణాల వల్ల మిగిలిపోయిన వారికి నవరత్నాలు-ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమం ద్వారా లబ్ధి మొత్తాన్ని లబ్ధిదారుల ఖాతాల్లో జమచేసే కార్యక్రమాన్ని గురువారం ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి..తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ కలెక్టరేట్ నుంచి కలెక్టర్ డా కృతికా శుక్లా, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, రాష్ట్ర అయ్యారక కార్పొరేషన్ చైర్‌పర్సన్ ఆవాల రాజేశ్వరి..గ్రామీణాభివృద్ధి, విద్య, బీసీ సంక్షేమం, సాంఘిక సంక్షేమం తదితర శాఖల అధికారులు, వివిధ ప్రాంతాల లబ్ధిదారులతో కలిసి వర్చువల్‌గా హాజరయ్యారు. బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లోకి నగదును జమచేసే కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించిన అనంతరం కలెక్టర్ కృతికా శుక్లా..ప్రజాప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి పథకాల లబ్ధిదారులు, విద్యార్థులకు రూ. 11.44 కోట్ల మెగా చెక్‌ను అందజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కృతికా శుక్లా మాట్లాడుతూ లబ్ధిదారులకు శుభాకాంక్షలు తెలియజేశారు. పథకాల లబ్ధి మొత్తాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో అత్యంత పారదర్శకత, జవాబుదారీ తనంతో అర్హులందరికీ సంతృప్తికర స్థాయిలో పథకాలు అందించడం జరుగుతోందని తెలిపారు. అర్హత ఉండి ఏ కారణంచేతనైనా లబ్ధి చేకూరకుండా ఉంటే వెంటనే గ్రామ, వార్డు సచివాలయాలను సంప్రదించి దరఖాస్తు చేసుకుంటే వెరిఫికేషన్ చేసి ద్వై వార్షిక నగదు మంజూరు కార్యక్రమంలో లబ్ధి చేకూర్చడం జరుగుతుందని కలెక్టర్ కృతికా శుక్లా వివరించారు. కార్యక్రమంలో డీఆర్‌డీఏ పీడీ కె.శ్రీరమణి, బీసీ సంక్షేమ శాఖ అధికారి ఎస్‌వీఎస్ సుబ్బలక్ష్మి, సాంఘిక సంక్షేమ జేడీ డీవీ రమణమూర్తి, మత్స్యశాఖ జేడీ పీవీ సత్యనారాయణ, వివిధ శాఖల అధికారులు, పథకాల లబ్ధిదారులు తదితరులు హాజరయ్యారు

నాక్ గుర్తింపుతో మరింత బాధ్యత పెరిగింది

విశాలాంధ్ర - రాజానగరం : తమ కళాశాలకు ఇటీవలే వచ్చిన నాక్ ఎ ప్లస్ ప్లస్ గుర్తింపుతో తమకు మరింత బాధ్యత పెరిగిందని ఐఎస్టిఎస్ మహిళ ఇంజనీరింగ్ కళాశాల చైర్మన్ కె.ఉపేంద్ర రెడ్డి అన్నారు. మండలంలోని తూర్పు

గానుగుడెం గ్రామంలోని కళాశాల కళాశాల చైర్మన్ ఉపేంద్ర రెడ్డి కి వచ్చిన ఆహ్వానం మేరకు కాకినాడలోని జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం వ్యవస్థాపక దినోత్సవ వేడుకలకు గురువారం విశిష్ట అతిథిగా హాజరయ్యారు. దీనిలో భాగంగా జవహర్లాల్ నెహ్రూ సాంకేతిక విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాలలో నాక్ గుర్తింపు తీసుకురావడంతో యూనివర్సిటీ ఉపకులపతి జివిఆర్ ప్రసాద్ రాజు,ఆంధ్రప్రదేశ్ సాంకేతిక ఉన్నత విద్యా మండలి చైర్మన్ హేమచంద్రారెడ్డి,వర్సిటీ రిజిస్ట్రార్ సుమలత మరియు జేఎన్టీయూ పూర్వ విద్యార్థి, ప్రస్తుత సబ్ కలెక్టర్ యశ్వంత్ రెడ్డి చేతులు మీదగా ప్రశంసా పురస్కారాలు అందుకున్నారు.దు శ్శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఐఎస్టిఎస్ కళాశాల ప్రిన్సిపల్ రాజశ్రీరావు,వివిధ శాఖల అధిపతులు,అధ్యాపకులు అభినందనలు తెలిపారు.

అల్లు అర్జున్‌కు అవార్డు పై హర్షం

విశాలాంధ్ర - అమలాపురం : జాతీయ ఉత్తమ నటుడుగా పుష్ప హీరో అల్లు అర్జున్ ఎంపికకావడంపై నటుడు పుష్ప సురేష్ శర్మ హర్షం వ్యక్తం చేసారు. పుష్ప యూనిట్ కష్టానికి ఈ అవార్డులు మరింత వన్నెతెచ్చాయని ఆయన అన్నారు. 69వ జాతీయ చలనచిత్ర అవార్డుల్లో తెలుగు సినిమా సత్తాను పుష్ప, ఆర్ఆర్ఆర్ చిత్రాలు

చాటిచెప్పడానికి కారణం ప్రేక్షకుల ఆదరణేనని సురేష్ శర్మ ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. తెలుగు సినిమాల సత్తాను చాటిన దర్శకులు సుకుమార్, రాజమౌళిలకు ధన్యవాదాలు తెలిపారు. అల్లు అర్జున్ ఉత్తమ నటుడుగా ఎంపిక కావడంపై స్వీట్లు పంచి సంతోషాన్ని వ్యక్తం చేసారు. పుష్ప చిత్రంలో తనకు నటుడిగా అవకాశం దక్కడం మరింత సంతోషాన్నిచ్చిందని సురేష్ శర్మ అన్నారు.

డ్రైనేజీల ఆక్రమణలపై కొరడా

విశాలాంధ్ర - కరప : కరప మెయిన్ రోడ్డు ప్రక్కన డ్రైనేజీలపై సిమెంట్ దిమ్మల వేసి డ్రైనేజీలు పైనే వ్యాపారం చేస్తూ మురుగు నీరు పోయే మార్గాలను మూసివేసిన మార్గాలను పంచాయతీ అధికారులు గురువారం తొలగించారు. కరప గ్రామ సర్పంచ్ సాదే ఆశాజ్యోతి లోహిదాస్, పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర కుమార్ కలిసి ఆక్రమణలను పూర్తిగా తొలగించే చర్యలు చేపట్టారు. వర్షాలు కాలం సీజన్ కావడంతో వర్షపు నీరు డ్రైనేజీల్లో పోయేందుకు అవకాశం లేక

డ్రైల్లో నీరు కూడా పైకి పొంగి రోడ్డుపైకి చేరి దుర్గంధం వెదజల్లుతుందని, దీంతో స్థానిక గ్రామవాసులు తెలియజేయడం జరిగిందన్నారు. ఈ సమస్య కరప మెయిన్ రోడ్డు పేపకాయల పాలెం వెళ్లే మార్గంలో తీవ్రంగా ఉండడంతో తక్షణమే చర్యలు చేపట్టామని నాగేంద్ర కుమార్ తెలిపారు. వ్యాపారస్తులు ఎవరైనా వ్యాపార సంస్థలను డ్రైన్లపైన పెట్టిన, సిమెంట్ దిమ్మలువేసి కాంక్రీటు చేసిన చట్టపరంగా పంచాయితీ తొలిగించే అధికారం వుందన్నారు. వ్యాపారస్తులు ఎవరు రోడ్డుపైకి రావద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాసరావు, పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

నల్ల బ్యాడ్జీలతో నిరసన

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన అప్పనపల్లి శ్రీ బాల బాలస్వామి వారి కేశఖండనశాలలో విధులు నిర్వహిస్తున్న 37 మంది కార్మికులు గురువారం నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలిపారు.

ప్రభుత్వం ఇచ్చిన 110 జీఓను నాలుగు నెలలు గడుస్తున్నా బాల బాలాజీ ఆలయంలో జీవోను అమలు చేయడం లేదంటూ ఆందోళన చేశారు. జీవో ప్రకారం తమకి వేతనాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అర్హత ఉన్న కార్మికులకు నెలకు 20 వేల రూపాయలు కమీషన్ ఇవ్వాలని జీవోలో పేర్కొన్నా బాల బాలాజీ దేవాలయం అధికారులు, చైర్మన్, పాలక మండలి తమకు న్యాయం చేయడం లేదని వాపోయారు. అధికారులు పాలకమండలి సభ్యులు తక్షణమే స్పందించి జీవో ప్రకారం ఒక వేతనాలు కల్పించాలని లేనియెడల శనివారం నుండి కేశఖండనశాలలో కత్తి డౌన్ కార్యక్రమాన్ని చేపడతామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామి వారి కళ్యాణ కట్ట నాయి బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షులు కాజులూరి సత్యనారాయణమూర్తి, అధ్యక్షులు రామేశ్వరపు నాగ వెంకట సత్య ప్రసాద్, సెక్రెటరీ పసలపూడి వీర వెంకట దుర్గారావు, ట్రెజరర్ రామేశ్వరపు శ్రీనివాస్ వైస్ ప్రెసిడెంట్ గూడపల్లి రాజా రమేష్, జాయింట్ సెక్రటరీ వద్దిపత్తి కొండలరావు, రామేశ్వరపు రంగయ్య, కాజులూరి మహావిష్ణు, పోలవరపు శ్రీరామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

దీప్తి పాఠశాలలో విజయోత్సవం

విశాలాంధ్ర - మామిడికుదురు : ప్రపంచంలోనే మొట్ట మొదటి సారిగా చంద్రుని దక్షిణ ధృవం పై కాలు మోపి చరిత్ర సృష్టించిన చంద్రయాన్-3 విజయంపై దీప్తి పాఠశాలలో విజయోత్సవ సంబ రాలు జరుపు

కున్నారు. దీప్తి విద్యార్థులు రూపొందించిన ఇస్రో రాకెట్ నమూనా ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. భారతదేశ ఖ్యాతిని ఖండాంతరాలకు చాటి చెప్పిన ఇస్రో శాస్త్రవేత్తలకు దీప్తి విద్యాసంస్థలు కరస్పాండెంట్ డివివి సత్యనారాయణ అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏవో జక్కంపూడి వెంకటేశ్వర రావు, ప్రధానోపా ధ్యాయులు యక్కలదేవర నాగన్న బాబు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో విద్యార్థుల ర్యాలీ

విశాలాంధ్ర - గొల్లప్రోలు : చంద్రయాన్-3 ప్రయోగం విజయవంతమైన సందర్భంగా గురువారం గొల్లప్రోలు పట్టణంలోని మాధురి విద్యాలయ చైర్మన్ కదారి తమ్మయ్య నాయుడు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులతో విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. ఈ సంద ర్భంగా మాధురి విద్యా లయ డైరెక్టర్ కదారి సీతాదేవి విద్యార్థులను

ఉద్దేశించి మాట్లాడుతూ సైన్సు యొక్క ప్రాముఖ్యతను, దాని గొప్పతనాన్ని గురించి పాఠశాల విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆమె జెండాను ఊపుతూ ర్యాలీని ప్రారంభించారు. ఈ ర్యాలీలో మాధురి విద్యాలయ, గొల్లప్రోలు ఇంఛార్జి డి మమత, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

దొంగబాబు మృతి తీరని లోటు

విశాలాంధ్ర - కిర్లంపూడి : చిల్లంగి ఎంపీటీసీ కాళ్ల దొంగబాబు మృతి చిల్లంగి, కిర్లంపూడి, జగపతి నగరం గ్రామాల ప్రజలకు తీరనిలోటని కిర్లంపూడి ఎంపీపీ తోట రవి, మాజీ సర్పంచ్ పెంటకోట నాగబాబు, వైస్ ఎంపీపీ బొద్దేటి గణపతి, ఎంపీడీవో బదే రాజేశ్వరరావు, మండల ఎంపీటీసీల సమైక్య అధ్య క్షుడు అల్లు శివరామకృష్ణ, బిసి సంఘం నాయకులు నైదాన బాబ్జి, పెనగంటి రాజేష్

పేర్కొన్నారు. బుధ వారం స్థానిక మండల పరిషత్ కార్యాలయం సమావేశపు హాలులో ఎంపీపీ తోట రవి అధ్యక్షతన కాళ్ల దొంగబాబు మృతిని పురస్కరించుకుని సంతాప సభ ఏర్పాటు చేశారు. ఈ సభలో వారితోపాటు పలువురు వక్తలు మాట్లాడుతూ కాళ్ల దొంగబాబు మూడు గ్రామాల ప్రజల్లోనూ పార్టీలకతీతంగా ప్రజా మన్ననలను పొందడమే కాకుండా, ప్రజా హృదయాలలో ప్రజాభిమానిగా చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. మహిళా ఎంపీటీసీ సాదే కుమారి మాట్లాడుతూ మంచి వ్యక్తిని కోల్పోవడం దురదృష్టకరమని కంట తడి పెట్టుకున్నారు. ఈ సందర్భంగా దొంగబాబు చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, దొంగబాబు కుటుంబానికి తమ తీవ్ర ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు. ఈ కార్యక్ర మంలో బండారు ప్రసాద్, రాపేటి ప్రసాద్, గోకేడ రాజా, సంగన వెంకటేశ్వరరావు, యల్లపు నానాజీ, శరకణం సంతోష్, పీలా లోవ సుబ్రహ్మ ణ్యం, మద్దాల రాంబాబు, దాడి పెదబుజ్జి, వేగి సాంబ శివ, ఉపాధిహామీ సిబ్బంది, మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది దొంగబాబు అభిమానులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRINCIPAL SENIOR CIVIL JUDGE, KAKINADA
S.O.P.No.11/2023
(For the estate of the deceased Batchu Ratnamala)

Between:
1) Batchu Raju Babu
2) Kancharla Vijaya Kumari
3) Batchu Naga Prakash ...Petitioners
and
NIL ...Respondents

పై నెంబరు SOP No.11/2023 పిటిషన్‌లో బచ్చు రత్నమాల గారు చనిపోయినందున సదరు బచ్చు రత్నమాల గారి పేరున ఉన్న హెడ్ పోస్ట్ ఆఫీస్, కాకినాడ A/c. No.0591808487లో గల రూ.5,54,251/- (అక్షరాలా ఐదు లక్షల యాభై నాలుగు వేల రెండు వందల యాభై ఒక్క రూపాయలు)ను 1 to 3 పిటిషనర్లకు మంజూరు చేయు నిమిత్తం Successation Certificate 1వ పిటిషనర్ అయిన బచ్చు రాజు బాబు గారి పేరున యిప్పించవలసినదిగా కోరుచూ 1 to 3 పిటిషనర్లు పై కోర్టువారి ఎదుట పిటిషన్ దాఖలు చేసియున్నారు. కావున ఎవరికైనా ఎటువంటి అభ్యంతరములు ఉన్నను ది.31-08-2023 తేదీన ఉదయం 10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట హాజరయ్యి మీ ఆక్షేపణలు తెలుపుకోవలెను.
(కోర్టువారి ఉత్తర్వుల ప్రకారం)

బోయనపల్లి రాధాకృష్ణ
ఎ.అనిల్‌కుమార్ రాజా
అడ్వకేట్స్, డో.నెం.6-1-9, జవహర్ వీధి, కాకినాడ, సెల్: 9440323951

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ అజెండా

విశాలాంధ్ర-అనపర్తి: గ్రామాల అభివృద్ధే వైసిపి ప్రభుత్వ అజెండా అని ఏఎంసీ చైర్మన్ సబ్బెళ్ళ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం రామవరంలో గడప గడపకు మన ప్రభుత్వం నిధులు రూ.5 లక్షల వ్యయంతో దేవి గుడి నుండి జమ్మి చెట్టు వరకు నిర్మించే సిమెంట్ రోడ్డుకు కృష్ణారెడ్డి, సర్పంచ్ గిరడా గంగాభవాని భూమి పూజ

నిర్వహించారు. అనంతరం కృష్ణారెడ్డి మాట్లాడుతూ రోడ్డు నిర్మాణంతో రైతులు, భక్తులకు ఎంతో సౌకర్యవంతంగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు నల్లమిల్లి భాగ్యలక్ష్మి, గొలుగూరి గౌతమి, నల్లమిల్లి పద్మావతి, చింతా బుల్లెమ్మాయి, నల్లమిల్లి వెంకటరెడ్డి, కర్రి రామచంద్రారెడ్డి, గుడిమెట్ల వెంకటరెడ్డి, కర్రి గాంధీ రెడ్డి, పులగం అన్ని రెడ్డి, గిరడా రాజు తదితరులు పాల్గొన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-దేవరపల్లి : అఖిల భారత విద్యార్థి సమైక్య (ఏఐ ఎస్ఎఫ్)ఆధ్వర్యంలో దేవరపల్లి మండలం ఎర్నగూడెం ప్రభుత్వ జూని యర్ కళాశాలలో ఎ. వంశీ అధ్యక్షతన ఏఐఎస్ఎఫ్ నూతన

కమిటీని ఎన్నుకున్నారు. మండల అధ్యక్షులుగా ఎం.శ్యాంబాబు, మండల సెక్రటరీగా టి.మహేష్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు చింతలపూడి సునీల్ మాట్లాడుతూ 88 సంవత్సరాల సుదీర్ఘ చరిత్ర కలిగిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థుల సమస్యల పట్ల నిరంతరం కృషి చేస్తుందని అన్నారు. జిల్లాలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల పరిస్థితి అధ్వా నంగా తయారైందని, మరి ముఖ్యంగా గోపాలపురం నియోజకవర్గంలో ఎర్నగూడెం, గోపాలపురం, దేవరపల్లి తదితర ప్రాంతాల్లో కనీసం వసతులు లేక విద్యార్థులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. రాబోయే రోజుల్లో ఈ సమస్యను జిల్లా కలెక్టర్ దృష్టిలో పెట్టి సమస్యలు పరిష్కారం అయ్యేంతవరకు ఉద్యమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరించారు మండల కమిటీలో ఏడుగురిని మండల కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఏఐఎస్ఎఫ్ మహిళా మండల అధ్యక్షురాలుగా బి. గౌతమి. సెక్రటరీగా ఎన్. వసంత, 15 మంది మహిళలను ఎన్నుకున్నారు.

అక్రమంగా తరలిస్తున్న ఎద్దు మాంస వాహనం స్వాధీనం

విశాలాంధ్ర - అనపర్తి : సామర్లకోట నుండి రాజమహేంద్రవరం వైపు వెళ్తున్న ఒక వాహనంలో అక్రమంగా తరలిస్తున్న ఎద్దు మాంసం గుర్తించి స్థానిక ఎస్ఐ ఆధ్వర్యంలో పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. గురు వారం అనపర్తిలో వాహనాల తనిఖీ నిర్వహిస్తుండగా సామర్లకోట నుండి రాజమండ్రి వెళ్లే వ్యాన్ పోలీసులను చూసి వెనక్కి తిప్పే ప్రయత్నం

చేయగా అనుమానంతో ఆ వాహనాన్ని ఆపి తనిఖీ చేయగా అక్రమంగా తరలిస్తున్న వేయి (1000) కేజీల ఎద్దు మాంసం సంఘటన బయటపడిందని ఎస్ఐ అప్పారావు తెలిపారు. దీంతో ఇద్దరు వ్యక్తులను అదుపులోకి తీసుకుని వాహనాన్ని సీజ్ చేసి పోలీస్ స్టేషన్ కు తరలించి కేసు నమోదు చేసినట్టు ఎస్ఐ అప్పారావు తెలిపారు.

అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు

టీడీపీ ధర్నా

విశాలాంధ్ర-కొవ్వూరు: కొవ్వూరు నియోజకవర్గం ద్వి సభ్య కమిటీ సభ్యులు జొన్నలగడ్డ సుబ్బరాయ చౌదరి, కంఠమణి రామకృష్ణారావు ఆధ్వర్యంలో కుమారదేవం గ్రామం లోని ఇసుక ర్యాంపు వద్ద గురువారం ధర్నా నిర్వహించారు. జెపివెంచర్స్ కాంట్రాక్టు మే నెలతో పూర్తయిపోయినా,నేషనల్

గ్రీన్ ట్రిబ్యునల్ సుప్రీం కోర్టు ఆదేశాలను కూడా కాదని ఆగకుండా అక్రమం గా ఇసుక తవ్వకాలను నిలిపివేయాలని మండల తెలుగు దేశం నాయకులు గ్రామస్తులతో కలిపి ధర్నా చేసినా మళ్ళీ రాత్రి నుంచి యథేచ్ఛగా అక్రమంగా ఇసుక రవాణా సాగిస్తుండటంతో తాము తిరిగి ధర్నా నిర్వహిస్తున్నామని తెదేపానాయకులు తెలిపారు. కొవ్వూరు టౌన్ అధ్యక్షులు దాయన రామకృష్ణ మండల పార్టీ అధ్యక్షులు వట్టికూటి వెంకటేశ్వర రావు తదితరులు మాట్లాడుతూ ఇకపై అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరిపితేపూర్తి స్థాయి ధర్నా చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పొట్రు శ్రీనివాస్, వేమగిరి వెంకట్రావు, కుమార దేవం గ్రామస్తులు పాల్గొన్నారు.

బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణ

విశాలాంధ్ర - సీతానగరం: బాబు జగ్జీవన్ రామ్ విగ్రహావిష్కరణలో రాజానగరం నియోజకవర్గ జనసేన ఇంఛార్జి బత్తుల బలరామకృష్ణ పాల్గొ న్నారు. మండలంలో గల పురుషోత్తపట్నం గ్రామ పంచాయితీ పరిధిలో రామచంద్ర పురం గ్రామంలో బాబు జగ్జీవన్ రామ్ విగ్రహ ఆవిష్కరణలో ముఖ్య అతిథిగా బత్తుల బలరామకృష్ణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బత్తుల బలరామకృష్ణ మాట్లాడుతూ భారతదేశంలో సామాజిక

న్యాయ సాధన కోసం కృషిచేసిన మహోన్నత వ్యక్తులలో బాబు జగ్జీవన్ రామ్‌కు ఒక ప్రత్యేక స్థానం ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ విజయ్ శంకర్, మట్టా వెంకటేశ్వర రావు, మద్దాల యేసు పాదం , నాగవరపు సత్తిబాబు, వీర మహిళలు, జనసేన నాయకులు, జన సైనికులు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE 1ST ADDITIONAL SENIOR CIVIL JUDGE : : KAKINADA
I.P. No. 33 of 2023

Between:
Pentapati Sivarama Krishna, S/o. Satyanarayana, Age 29 Years, Occ: Nil, D.No. 3-51, Rameswaram Village, Pedapudi Mandal, Kakinada District. (Kakinada AJCJ Court Limits) ...Petitioner
and
Nalam Vekata Reddy and 15 Others ...Respondents

To,
1) **Nalam Venkata Reddy,** S/o. Not Known, Prop: Sri Veerabhadra Agencies, D.No. 16-2-7, Atkurivari Street, Samalkot Town & Mandal, Kakinada District.
2) **Mutyala Narendra Kumar,** S/o. Not Known, Jai Durga Agencies, Temple Street, Opp. Rajasthan Iron Company, Kakinada, Kakinada District.
3) **Madduri Swamy,** S/o. Not Knonw, Pepakayalapalem, Karapa (M), Kakinada District.
4) **Suthapalli Rajesh,** S/o. Nookaraju, Gollapudivari Street, Cinema Road, Kakinada City.
5) **Mamidipaka Harihara Viswanadha Subbarao,** S/o. Ramana, Sri Lakshmi Enterprises, Tilak Street, Kakinada, Kakinada District.
6) **Grandhi Rajesh,** S/o. Not Known, Sri Lakshmi Enterprises, Peddapuram, Kakinada District.
7) **Appanna Venkatesh,** S/o. Kamaraju, Opp. Sadhana Public School, Suryanarayanapuram, Kakinada, Kakinada District.
8) **Gamani Veera Venkata Surya Satyanarayana,** S/o. Not Known, Beside Street of Reliance Petrol Bunk, Near Collector Office, Kakinada, Kakinada District.
9) **Kulimi Apparao,** S/o. Not Known, Beside Raghu Wines, Annamma Ghati Center, Kakinada.
10) **Kurmapu Ramesh,** S/o. Mallikharjun, Perrajupeta 3rd Street, Kakinada, Kakinada District.
11) **Solleti Pawan Kumar,** S/o. Not Known, Bank Peta, Kakinada, Kakinada District.
12) **Kandula Mouli Varaprasad,** S/o. Rambabu, Near Anjaneyaswamy Statue, Ganganapalli Village, Kakinada Rural, Kakinada District.
13) **Kandula Satya Ramaswamy,** S/o. Rambabu, Near Anjaneyaswamy Statue, Ganganapalli Village, Kakinada Rural, Kakinada District.
14) **Bondada Surya Bhaskara Rao,** S/o. Subrahmanyam, Near Sai Baba Temple, Rameswaram, Pedapudi Mandal, Kakinada District.
15) **Vankayala Satyanarayana,** S/o. Sai Babu, Navaram, Sattelite City - A Block, D.No. 1-180, Near 6 Kulayilu, Opp. Elementary School, Rajamahendravaram (R), E.G. District.
16) **Devagupthapu Sai Krishna,** S/o. Not Known, Drivers Colony, Alluri Sitaramaraju Colony, Turangi, Kakinada Rural, Kakinada District.

పై తెలిపిన శ్రీ కోర్టులో పై నెంబరు గల ఐ.పి. పిటీషను దాఖలు చేసిన పిటీషనరు తనను ఇన్‌సాల్వెన్సీ సెక్షన్ 10 ప్రకారం ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని పిటీషను దాఖలు చేసియున్నందున, పై నెంబరులో చూపబడిన రెస్పాండెంట్లు **ది. 25-9-2023న ఉదయం గం. 10-30 ని॥లకు** కోర్టువారి ముందు స్వయంగా గానీ, మీ వకీలు గారి ద్వారా గానీ హాజరు అయ్యి మీ అభ్యంతరములు తెలుపుకోవచ్చును. లేని యెడల శ్రీ కోర్టువారు రికార్డు ప్రకారం తదుపరి ఉత్తర్వులు ఇవ్వగలరు. శ్రీ కోర్టువారి ఆర్డరు ప్రకారం ఈ ప్రకటన జారీచేయడమైనది.

కొటికలపూడి సత్య శ్రీనివాసరావు, అడ్వకేట్
కాకినాడ,
ది.24-08-2023
డో.నెం. 5-2-48/1ఎ. మాదిరెడ్డివారి వీధి, కాకినాడ. మొబైల్ : 98481 66578

టీడీపీ మేనిఫెస్టోతో అన్ని రంగాల అభివృద్ధి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెదేపా జాతీయ అధ్యక్షులు చంద్రబాబు ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో పథకాలు ప్రతి ఒక్కరికి ఉపయోగపడతాయని , రైతులకు ప్రతి ఏటా రూ. 20 వేలు నేరుగా వారి ఖాతాలో జమ చేయడం జరుగుతుందని మేనిఫెస్టోలో రైతులకు వారి ఖాతాలో నగదు జమ చేసే ప్రక్రియ మేనిఫెస్టోలో ప్రవేశపెట్టడం ఆనందదాయక మని రాజవరం గ్రామపంచాయతీ మాజీ సర్పంచ్ వాడపల్లి రాధాకృష్ణ పేర్కొన్నారు. గురువారం రాజవరం గ్రామ కమిటీ అధ్యక్షుడు సుధగాని సత్యనారాయణ ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ పరిధిలో భవిష్యత్తు గ్యారెంటీ, యువశక్తి పథకాల గురించి ఇంటింటికి వెళ్లి వివరించారు. ఈ కార్యక్రమంలో రాపోలు పతి రాజు, కాకర్లమూడి రాజేశ్వరరావు, గర్శికూటి శ్రీను, ఎర్రావుల ఏడుకొండలు, గరికపాటి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

డి.ఎస్.పి ధనుంజయుడుకు అభినందనలు

విశాలాంధ్ర-జంగారెడ్డిగూడెం: ఇటీవల సెంట్రల్ హోంశాఖ ఎక్సలెన్సీ అవార్డు పొందిన జంగారెడ్డిగూడెం డిఎస్పీ ధనుంజయుడును పట్టణంలోని పలువురు మహిళా సంఘాల ఆధ్వర్యంలో గురు వారం అభినందనలు తెలియ జేశారు. భవిష్యత్ లో మరిన్ని ప్రతిభా పురస్కారాలు పొందాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హ్యూమన్ రైట్స్ సంఘ నాయకురాలు దాట్ల అన్నపూర్ణ దేవి,పట్టణ వైసీపీ పట్టణ మహిళా అధ్యక్షురాలు నాగదేవి, మానవత జిల్లా కన్వీనర్ త్రిపుర రమేష్, మెప్మా ఆర్పీ నాగలక్ష్మి,హేమలత తదితరులు పాల్గొన్నారు.

ఇస్రో శాస్త్రవేత్తలకు అభినందనలు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : యావత్ భారతదేశం అంతా గర్వించదగ్గ మహా గొప్ప విజయాన్ని భారతదేశానికి అందించిన ఇస్రో శాస్త్రవేత్తలకు ధన్యవాదాలు తెలియజేస్తూ స్థానిక సిద్ధార్థ ఇంగ్లీష్ మీడియం పబ్లిక్ హై స్కూల్ వద్ద విద్యార్థిని విద్యార్థులు రాకెట్ నమూనాను తయారు చేసి ఇస్రో శాస్త్రవేత్తల యొక్క గొప్ప కీర్తిని చాటిచెప్పారు. చంద్రయన్ - 3 విజయవంతం కావడంతో పాఠశాలలోని విద్యార్థులంతా ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ ఐ. రాజ్ కుమార్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాలల్లో ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా విని దేశం గర్వించగలిగే ఉన్నత శిఖరాలను అధిరోహించాలని విద్యార్థులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆనంద్, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

లోకేష్‌ను కలిసిన పారేపల్లి రామారావు

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్ర ఏలూరు జిల్లాలో ప్రవేశిస్తున్న నేపథ్యంలో ఆయనను మర్యాదపూర్వంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికిన పోలవరం మాజీ ఏఎంసీ చైర్మన్ పారేపల్లి రామారావు. ఈయన వెంట మండల పార్టీ అధ్యక్షులు పారేపల్లి నరేష్, సీనియర్ నాయ కులు పరిమి రాంబాబు, తెలుగు యువత నాయకులు ఉద్దండం లెజెండ్, టేక్కెం సీతారాములు తదితరులు పాల్గొన్నారు.

అధిక ధరలకు వ్యతిరేకంగా నిరసనలు

విశాలాంధ్ర - కలిదిండి: అధిక ధరలకు వ్యతిరేకంగా ఈనెల 28 నుంచి సెప్టెంబర్ 4 వరకు సిపిఎం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా కార్యవర్గ సభ్యులు డి.ఎన్ వి డి ప్రసాద్ అన్నారు. గురువారం యుటిఎఫ్ కార్యాలయం నందు సిపిఎం పార్టీ నియోజకవర్గ విస్తృత సాయి స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరుద్యోగం, విద్యుత్ చార్జీలు అధిక ధరలకు వ్యతిరేకంగా దేశవ్యాప్తంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. గ్రామ సచివాలయాల వద్ద మండల కేంద్రాలలో నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. గురువాయిపాలెం - పెద్దలంక ఆర్ అండ్ బి రహదారి అత్యంత ప్రమాదకరంగా ఉందని పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారు. రోడ్లు బాగు చేయకుండా ప్రభుత్వం, అధికారులు అలసత్వం వహిస్తున్నారు అన్నారు. ఈ కార్యక్రమంలో కలిదిండి, కైకలూరు మండల పార్టీ కార్యదర్శి శేషపు. మహంకాలరావు, కురెళ్ళ. లాజర్, వీరవల్లి. భాస్కరరావు, చిన్నం. మాధవ, ఏ. వెంకటేశ్వరరావు, పి. జ్ఞానేష, పి. సత్యనారాయణ, జె. మహేష్, డి. వెంకట సత్యనారాయణ, కే. శ్రీనివాస్, పి. రాజేష్, అనిల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలలో చెత్త బుట్టల పంపిణీకి సిద్ధం

విశాలాంధ్ర-పోడూరు : జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకం లో భాగంగా పోడూరు మండలంలోని గ్రామ పంచాయతీలలో పంపిణీకి చెత్తబుట్టలు సిద్ధమయ్యాయి. జగనన్న స్వచ్ఛ సంకల్పం పథకంలో భాగంగా గ్రామాలలో ప్రతి ఇంటికి తడి చెత్త వేయడానికి ఒక చెత్త బుట్ట, పొడి చెత్త వేయడానికి ఒక చెత్త బుట్ట పంపిణీ చేయనున్నారు. మండల వ్యాప్తంగా గ్రామాల వారిగా మొత్తం 16వేల చెత్త బుట్టలు అవసరం కాగా ఇప్పటివరకు 10 వేల చెత్తబుట్టలు ప్రభుత్వం నుంచి పంపిణీ అయినట్లు ఎంపీడీవో డి సుహాసిని తెలిపారు. మండల పరిషత్ కార్యాలయం నుండి చెత్త బుట్టలను గురువారం గ్రామ పంచాయతీ లకు సరఫరా చేస్తున్నారు. ప్రజలందరూ పంచాయతీ నుండి ఇచ్చిన చెత్తబుట్టలను సద్వినియోగం చేసుకోవాలని జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, ఎంపీడీవో డి సుహాసిని, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ బుజ్జేశ్వరరావు తెలిపారు.

నియోజకవర్గంలో వైసీపీ అభివృద్ధికి అందరూ సహకరించాలి



విశాలాంధ్ర-పోడూరు: పాలకొల్లు నియోజకవర్గంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీని మరింత అభివృద్ధి చేసేందుకు వైసిపి నాయకులు కార్యకర్తలు అందరూ సహకరించాలని పాలకొల్లు నియోజకవర్గం వైసీపీ ఇన్ చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు(గోపి) కోరారు. నియోజకవర్గ వైసిపి ఇన్ చార్జిగా నియమితులైన తరువాత మొదటిసారిగా పోడూరు మండలంలోని పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని పెనుమదం రావిపాడు వద్దిపర్రు గ్రామాలను గురువారం ఆయన సందర్శించి స్థానిక వైసీపీ నాయకులను కార్యకర్తలను కలుసుకున్నారు. ఆయా గ్రామాలలోని నాయకులను కార్యకర్తలను జడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్ మండల కన్వీనర్ కలిదిండి గణపతిరాజు స్థానిక నాయకులను వైసీపీ కార్యకర్తలను గోపీకి పరిచయం చేశారు. ప్రతి ఒక్కరు తమ పూర్తి సహకారాన్ని అందించాలని గోపి కోరారు. కార్యకర్తలకు స్థానిక నాయకులకు తాను అండగా ఉంటానన్నారు. నియోజకవర్గ వైసిపి నాయకులు యెడ్ల తాతాజీ కొర్రపాటి వీరాస్వామి తదితరులు గోపీ వెంట ఉన్నారు.

ఉత్పత్తి ఖర్చు తగ్గింపుతో రైతులకు ఉపయోగం

జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

విశాలాంధ్ర-ఏలూరు: జిల్లాలో రైతుల ఆదాయం పెంపొందించే దిశగా విస్తృతంగా ఫార్మర్ ప్రొడ్యూసర్ ఆర్గనైజేషన్లను (ఎఫ్ పిఓ) ఏర్పాటు చేయాలని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ఉధ్యానశాఖ అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక యంపిడిఓ కార్యాలయం ఉద్యానవన శాఖ ఆధ్వర్యంలో రైతు ఉత్పత్తి దారులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సమావేశం లో ముఖ్యఅతిధిగా పాల్గొన్న జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ మాట్లాడుతూ ఉత్పత్తి మరియు మార్కెటింగ్ లో స్కేల్ ఆఫ్ స్కేల్ ను ఉపయోగించడం ద్వారా రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేసే లక్ష్యాన్ని సాధించడంలో రైతు ఉత్పత్తిదారుల సంస్థలు(ఎఫ్ పిఓలు) కీలక మన్నారు. దీర్ఘకాలికంగా ఆదాయ-ఆధారిత వ్యవసాయానికి ఎఫ్ పిఓలు భరోసానిస్తా యన్నారు. ఇది వ్యవసాయ ఉత్పత్తి ఖర్చును తగ్గించడం ద్వారా రైతులకు ఎక్కువ డబ్బు సంపాదించడానికిఉపయోగపడుతుందన్నారు. జిల్లాలో ఉన్న అన్ని ఉధ్యాన పంటలకు అధిక లాబాలు అందించేలా తోడ్పడటానికి ఉధ్యాన శాఖ అధికారులు కృషి చేయాలన్నారు. ఎఫ్ పిఓ గ్రూపులకు ఏఐఎఫ్ పథకం కింద కలెక్షన్ సెంటర్, కోల్డ్ రూమ్ కింద 75 శాతం సబ్సిడీతో అమలు చేయడం జరుగుతుందన్నారు. అలాగే పిఎఫ్ యం ఎఫ్ ఇ పథకం కింద 35 శాతం సబ్సిడీతో ఫుడ్ ప్రోసెసింగ్ యూనిట్స్ ఏర్పాటు చేసుకోవచ్చునని రూ. 10 లక్షలు ఒక యూనిట్ కు ఇవ్వబడుతుందని వివరించారు. రైతులకు డైరెక్ట్ ప్రొడ్యూస్ మార్కెటింగ్ కంటే ప్రొసెస్డ్ ఫుడ్స్ ద్వారా లాభదాయకమని, వారియొక్క వార్షిక ఆదాయం ఎక్కువగా పెరుగుతుందని వివరించారు. సమావేశంలో సిడిబి డిప్యూటీ డైరెక్టర్ ఎస్. కుమార్, ఎపిఎఫ్ పిఎస్ జోనల్ మేనేజరు కెజె మారుతీ, ఉధ్యాన శాఖ డిప్యూటీ డెరెక్టర్ డా. ఎస్. రామ్మోహన్, నాబార్డ్ డిడిఎం నవకాంత్, తదితరులు పాల్గొన్నారు.

జిన్నూరులో టిడిపి మహాశక్తి

విశాలాంధ్ర-పోడూరు :తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం గ్రామ గ్రామానికి భవిష్యత్తు గ్యారెంటీ పథకాలను చేర్చాలన్న ఉద్దేశంతో పాలకొల్లు నియోజకవర్గంలో టీడీపీ నిర్వహిస్తున్న మహాశక్తి కార్యక్రమంలో భాగంగా గురువారం మండలంలోని జిన్నూరు లో మహాశక్తి కార్యక్రమం జరిగింది. మహిళలతో సమావేశం ఏర్పాటు చేసి టీడీపీ మహిళలకు చేకూర్చే లబ్ధిని, తెలుగుదేశం పార్టీ మినీ మేనిఫెస్టోలో మహిళల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన పథకాలను మండల టీడీపీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు వివరించారు. పాల నాగలక్ష్మి, కర్నేన రోజారమణి, తెలుగుదేశం పార్టీ నాయకులు భూపతి రాజు సత్యనారాయణ రాజు, దాసరి రత్నరాజు, పాలవలస తులసిరావు, వల్లూరి మాధురి, బొక్క కనకదుర్గ, బాలం వరలక్ష్మి, గుబ్బల యశోద, గుబ్బల మహాలక్ష్మి, తోకలపూడి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

అపరిచితులకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర -కైకలూరు : పరిచయం లేని అపరిచిత వ్యక్తులకు దూరంగా ఉండాలని బార్ అసోసియేషన్ అధ్యక్షుడు మాడెం వీర వెంకటసత్యనారాయణ విద్యార్థులకు సూచించారు.మండల లీగల్ సెల్ కమిటీ ఆధ్వర్యంలో స్థానిక జాగృతి హైస్కూల్లో న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అపరిచిత వ్యక్తులు ప్రలోభాలకు గురిచేసి బాలబాలికలను తప్పుదోవ పట్టించే సంఘటన జరుగుతున్నాయన్నారు. ముఖ్యంగా బాలికలు అపరిచితుల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జాయింట్ సెక్రెటరీ చావలి శంకర్ శాస్త్రి,మహిళా ప్రతినిధి ఎండి రజీమున్నీసా,పెనల్ అడ్వకేట్ పి పవన్ కాంత్ న్యాయవాదులు వి మమత, అలేఖ్య,మహిళా పోలీస్ ఆశా, ఎం ఎల్.ఎస్.సి కోఆర్డినేటర్ దుర్గాభవాని, పారా లీగల్ వాలంటీర్స్ రాంబాబు, వేణు, స్కూల్ ప్రిన్సిపాల్ కిషోర్ బాబు, ప్రసాద్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నిరీక్షణరాజుకు డాక్టరేట్

విశాలాంధ్ర-కాళ్ళ: కోపల్లె గ్రామానికి చెందిన సంఘ సేవకుడు, అంబేద్కర్ అసోసియేషన్ అధ్యక్షుడు డి.నిరీక్షణ రాజుకు గోవా లోని సన్ రిజ్ యూనివర్సిటీ నుంచి డాక్టరేట్ అవార్డును ఈనెల 21న అందుకున్నారు.తన సంపాదనలో కొంతైనా సామాజిక , ఆధ్యాత్మిక సేవలు అందిస్తున్నారు. ఆయన చేసిన సేవలను గుర్తించి గోవాలోని సన్రైజ్ యూనివర్సిటీ గౌరవ డాక్టరేట్ అవార్డును ప్రధానం చేసింది.గత 15 ఏళ్లుగా ఆక్వా కార్మికులకు, పేదలకు తన వంతు సాయం చేస్తున్నారు.కోపల్లె గ్రామంలో అంబేద్కర్ అసోసియేషన్ ఆధ్వ ర్యంలో అంబేద్కర్ జయంతి,వర్ధంతి వేడుకలు ప్రతి ఏటా నిర్వహిస్తున్నారు. ప్రతి ఏటా క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నారు.ఆక్వా పరిశ్రమల్లో పనిచేసే కార్మికులకు కరోనా మొదటి,రెండు దశల్లో వందలాది మంది కార్మికులకు లక్షల రూపాయలు విలువైన నిత్యావసర సరుకులు అందించారు.కరోనా,లాక్ డౌన్ కారణంగా ఉపాధి లేక ఇబ్బంది పడుతున్న వందలాదిమంది ఆక్వా కార్మికులు కుటుంబాలకు, పలు గ్రామాల్లో పేదలకు ఆర్థిక సహకారం అందించారు. డాక్టరేట్ అందుకోవడం పట్ల కోపల్లె గ్రామస్తులు నిరీక్షణరాజు ను అభినందిస్తున్నారు.

చంద్రయాన్-3 విజయం మనందరిది-

విశాలాంధ్ర -భీమవరం: చంద్రయాన్-3 విజయాన్ని పురస్కరించుకుని మార్నింగ్ కాఫీ క్లబ్ సభ్యులు ప్రకాశం చౌక్ లో కేక్ కట్ చేసి చాకోలేట్స్, స్వీట్స్ పంచిపెట్టారు. ఈ సందర్భంగా క్లబ్ కన్వీనర్ బొండా రాంబాబు మాట్లాడుతూ ఇస్రో చైర్మన్ శ్రీ సోమనాథ్ బృందానికి, భారత ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదాలు తెలిపారు. ప్రపంచ దేశాల్లోనే భారత్ ప్రత్యేక స్థానం సంపాదించిందని హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో సభ్యులు కారుమూరి సత్యరాయణ మూర్తి, ఓలేటి శ్రీను, కోట్ల నాని, భట్టిప్రోలు శ్రీనివాసరావు, బొండా హనుమంతరావు, కోట్ల ప్రసాద్, జైన్, చవ్వాశ్రీనివాస సుబ్బారావు, సకలా కుమార్, మానేపల్లిరవి చిన్నారావు,తటవర్తిబదరి, జూలూరి రాజా,కంచర్ల భాస్కర్రావు గుప్తా,కనగర్ల కిషోర్,రామకృష్ణ, పిఆర్కే, గుండు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం

విశాలాంధ్ర-ఏలూరు: ప్రభుత్వ పాఠశాలలలోని విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని జిల్లా పరిషత్ చైర్ ఘంటా పద్మశ్రీ అన్నారు. సత్రంపాడులోని జిల్లా పరిషత్ హైస్కూల్ ను గురువారం జెడ్పీ చైర్ పర్సన్ పర్సన్ ఆకస్మికంగా తనిఖీ చేసి, పాఠశాల తరగతులు, విద్యా బోధన, పారిశుధ్యం, టాయిలెట్ల నిర్వహణ వైద్య సిబ్బంది విద్యార్థులకు నిర్వహిస్తున్న ఆరోగ్య పరీక్షలను పరిశీలించారు. ఈ సందర్భంగా పద్మశ్రీ మాట్లాడుతూ విద్య ద్వారానే పేదరిక నిర్మూలన సాధ్యమని నమ్మిన ముఖ్యమంత్రి జగన్ విద్యాభివృద్ధికి విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా వైద్య సిబ్బంది నిర్వహిస్తున్న వైద్య సేవలను పరిశీలించారు. విద్యార్థి, విద్యార్థినులకు రక్తహీనత నివారణ మాత్రలను జెడ్పి చైర్ పర్సన్ స్వయంగా వేశారు. అనంతరం పాఠశాలలోని టాయిలెట్ల నిర్వహణ ను పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. పాఠశాల ప్రధానోపాధ్యాయిని శైలజ, పేరెంట్స్ కమిటీ చైర్మన్ విజేష్, వైసిపి బి సి సెల్ జిల్లా అధ్యక్షులు ఘంటా ప్రసాదరావు, ప్రభృతులు పాల్గొన్నారు.

మహిళల ఆర్థికాభివృద్ధికి మహాశక్తి పథకం

విశాలాంధ్ర - నిడదవోలు : టీడీపీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోలో హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకం మహిళలల ఆర్థికాభివృద్ధికి దోహద మవుతుందని పట్టణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొమ్మిన వెంకటేశ్వరరావు అన్నారు. తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టో 'భవిష్యత్తుకు గ్యారెంటీ'లో భాగంగా లో మహిళల కోసం టీడీపీ హామీ ఇచ్చిన 'మహాశక్తి' పథకాలపై స్థానిక 28 వ వార్డులో ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటేశ్వర రావు మాట్లాడుతూ రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి టీడీపీ మినీ మేనిఫెస్టోలో హామీ ఇవ్వడం జరిగిందన్నారు. మహిళల ఆర్థిక అభివృద్ధికి చంద్రబాబు నాయుడు అధిక ప్రాధాన్యత నిచ్చారన్నారు. నిడదవోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇన్‌చార్జి బూరుగుపల్లి శేషారావు ఆధ్వర్యం లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో నిడదవోలు నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు నల్లూరి పుష్పవతి,ఎస్కే ఫాతిమా,ఏకలక్ష్మి, ముంతాజ్, పట్టణ టీడీపీ కార్యదర్శి తిరుపతి సత్యనారాయణ,కౌన్సిలర్ కారంకి నాగేశ్వరరావు, తన్నీడి వీర వెంకట సత్యనారాయణ, బైపే రాజేశ్వరరావు,కేదార్ శెట్టి రవికుమార్, ఎస్కే.ఇషాక్, అబ్దుల్ అజీజ్ బాషా,సల్మాన్ రాజు,డి. రామారావు, జి.విజయ్ కుమార్ డి.శ్రీనివాస్, ఎస్కే కరీం,పార్టీ నాయకులు, కార్యకర్తలు, మహిళలు అభిమానులు పాల్గొన్నారు.

పాత పెన్షన్ కావాలి

విశాలాంధ్ర - తాళ్లపూడి : సిపియస్ విధానమును రద్దు చేసి పాత పెన్షన్ విధానము అమలు చేయాలని కోరుతూ వైనాట్ ఓపియస్ పోస్టర్ ను తహసిల్దార్ కార్యాలయం వద్ద ఆవిష్కరణ చేసినట్లు జిల్లా సిపియస్ ప్రధాన కార్యదర్శి జోధాల వేంకటేశ్వర రావు అన్నారు. ముఖ్యమంత్రి ఎటువంటి హామీ యిచ్చిన పాత పెన్షన్ మాత్రమే అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు లక్ష్మి పతి, మండల బాధ్యులు ప్రసన్న కుమార్,రాము,రమణ,రాజు, మునేశ్వరావు, జిల్లా బాధ్యులు శంకర్, రాజ శేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా పైడితల్లి అమ్మవారి జాతర మహోత్సవాలు

విశాలాంధ్ర - కిర్లంపూడి : కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం జగపతినగరం గ్రామంలో వేంచేసియున్న శ్రీ పైడితల్లి అమ్మవారి జాతర మహొత్సవాలు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా నిర్వహించారు. అమ్మ వారి జాతర మహొత్స వాలను పురస్కరించుకుని జగపతినగరం గ్రామానికి చెందిన అధిక సంఖ్యలో మహిళలు భారీ ఊరేగింపు నిర్వహించి అమ్మవారికి బోనాలు సమర్పించారు. అమ్మవారి జాతర మహొత్సవాలను పురస్కరించుకొని జగపతినగరం గ్రామంతో పాటు కిర్లంపూడి, చిల్లంగి గ్రామాలకు చెందిన అధిక సంఖ్యలో భక్తులు తరలివచ్చి అమ్మవారిని దర్శించుకుని తీర్థ ప్రసాదములు స్వీకరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన గరగలుత్యాలు, ఆర్కెస్ట్రా, అగోరాలు వంటి పలు సాంస్కృత కార్యక్రమాలు భక్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఆలయానికి వచ్చిన భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా ఆలయ కమిటీ సభ్యులు చర్యలు తీసుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

ఉత్తమ సేవలే గుర్తింపు తెస్తాయి

విశాలాంధ్ర - నిడదవోలు :ఆదర్శ వంతమైన ఉత్తమ సేవలే గుర్తింపుతెస్తామని అందుకు నిడదవోలు ఉప ఖజానాధి కారిగా సేవలందిస్తున్న అప్పారావు నిదర్శనమని ప్రభుత్వ పెన్షనర్ల సంఘం అధ్యక్షులు బలగం అప్పారావు, ప్రధాన కార్యదర్శి కీర్తి ఆంజ నేయులు అన్నారు.77వ స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా ఉత్తమ ఉప ఖజానాధికారిగా అవార్డు పొందిన జి. అప్పారావు ను ప్రభుత్వ పెన్షనర్ల సంఘం నిడదవోలు శాఖ గురువారం ఖజానా కార్యాలయంలో సన్మానించారు. పలువురు ఆయన సేవలను కొనియాడారు.ఈ కార్యక్ర మంలో బొజ్జ పాపారావు, పొన్నా కృష్ణ బాబు, పొన్నా సుబ్రహ్మ ణ్యం, దుర్గారావు, ఎస్.ఎం. షరీఫ్, కే.జీ.కే. సామ్రాజ్యం, ఆరుగొల్లు వెంకటేశ్వర్లు, భాస్కరరావు, జి. పాండురంగారావు, దుర్గారావు, రమణ, పెన్షనర్స్ పాల్గొన్నారు.

గ్రామగ్రామాన కాంగ్రెస్ ర్యాలీలు నిర్వహించాలి

విశాలాంధ్ర - అమలాపురం : అమలాపురం రూరల్ మండల కాంగ్రెస్ పార్టీ సమావేశం ఇందుపల్లి గ్రామంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కుదుపూడి శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ సమన్వయ కమిటీ కన్వీనర్ మహ్మద్ ఇస్మాయిల్ ఆరీఫ్ హాజరయ్యారు. ఆరిఫ్ మాట్లాడుతూ పార్టీ బలోపేతం చేయాలని, మండలంలో పార్టీ పునర్నిర్మాణం త్వరలో జరుగుతుందని, గ్రామ గ్రామానికి కాంగ్రెస్ పేరుతో బైక్ ర్యాలీలు నిర్వహించాలని తెలిపారు. పార్టీ బలోపేతానికి మండల నాయకులు, కాంగ్రెస్ కార్యకర్తలు అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యురాలు అయితాబత్తుల సుభాషిణి, సమన్వయ కమిటీ సభ్యులు అడపా మాచరరావు, రాయుడు రమణ, రాయుడు గంగాభవాని, పులుసుగంటి ప్రకాష్, సత్తి బాపూజీ, కొప్పుల భాస్కర్‌రావు, కుమార్ సింగ్, ఏలేశ్వరపు రాధాకృష్ణ, చోల్లంగి దశరథ, దొమ్మటి రమణ కార్యకర్తలు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాల నివారణకు పటిష్ట ప్రణాళికలు

విశాలాంధ్ర-భీమవరం: రోడ్డు ప్రమాదాల నివారణకు ముందస్తుగా పటిష్టమైన చర్యలు చేపట్టాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.కృష్ణవేణి సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. గురువారం స్థానిక జిల్లా కలెక్టరెట్ కార్యాలయం స్పందన సమావేశ మందిరంలో జిల్లా రెవెన్యూ అధికారి కె. కృష్ణవేణి అధ్యక్షతన జిల్లా రహదారులు భద్రతా కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ అత్యధిక శాతం జనాభా రోడ్డు ప్రమాదాల్లోనే ప్రాణాలు కోల్పోతున్నారరని అన్నారు. జనాభాతో పాటు వాహనాల వినియోగం కూడా పెరిగిన నేపథ్యంలో రవాణా, అనుబంధ శాఖల అధికారులు రహదారులు భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. జిల్లాలో పలుచోట్ల జరిగిన రోడ్డు ప్రమాదాలపై పోలీస్, రవాణా, రహదారుల శాఖల అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి ప్రమాదం జరగడానికి కారణాలు, నివారణకు తీసుకోవాల్సిన చర్యలపై నివేదికను సమర్పించాలన్నారు. ప్రమాదం జరిగిన తర్వాత తీసుకునే చర్యలు కంటే ముందస్తుగానే తగిన చర్యలు తీసుకుంటే రహదారుల భద్రత కమిటీ సమావేశం సత్ఫలితాలను ఇస్తుందన్నారు. కాళీపట్నం, ముత్యాలపల్లి గ్రామాలకు అనుకుని ఉన్న జాతీయ రహదారిపై పశువులు తిరగడం వలన పలు ప్రమాదాలు జరుగుతున్నాయని సమావేశం నేషనల్ హైవే అధికారులు సమావేశం దృష్టికి తీసుకొచ్చారు. దీనిపై డిఆర్వో స్పందిస్తూ వెంటనే జిల్లా పంచాయతీ అధికారి ద్వారా సంబంధిత పంచాయతీ సర్పంచులకు లిఖిత పూర్వకంగా తెలియజేయాలన్నారు. ఈ విషయమై పోలీస్ శాఖ వారు కూడా సంబంధిత గ్రామ ప్రజలతో మాట్లాడాలని సూచించారు. వీరవాసరం, లంకలకోడేరు, భీమవరం బైపాస్, ఉండి, ఉండి నుండి గణపవరం ప్రాంతాల్లో స్పీడ్ బ్రేకర్లు, ప్రమాద హెచ్చరిక బోర్డులు లేవని రవాణా శాఖ పరిశీలనలో గుర్తించడం జరిగిందని ఆర్టీసీ ప్రతినిధి సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయమై పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను డిఆర్ఓ ఆదేశించారు. జిల్లా రవాణా అధికారి టి. ఉమామహేశ్వరరావు మాట్లాడుతూ జిల్లాలో మే నుండి జూలై వరకు 46 రోడ్డు ప్రమాదాలు జరిగాయని, 47 మంది చనిపోయారని, 164 మంది క్షతగాత్రులు అయినట్టు తెలిపారు. చివరిగా రోడ్డు భద్రత సూచనలపై గోడ ప్రతులను జిల్లా రెవెన్యూ అధికారీ చేతుల మీదుగా ఆవిష్కరించడం జరిగింది.ఈ సమావేశంలో ఆర్ అండ్ బి ఈఈ లోకేశ్వరరావు, భీమవరం మున్సిపల్ కమిషనర్ ఎస్.శ్యామల, డీఈవో ఆర్ వెంకటరమణ, డి టి ఆర్ బి ఎస్ఐ శ్రీనివాస్, ట్రాఫిక్ ఎస్ఐలు ఫయాజుద్దీన్, సతీష్, ఎంవిఐలు కేఎస్ ప్రసాద్, వెంకటేశ్వరరావు, వెంకటరమణ, డిఎస్ఎస్ నాయక్, సంజీవ్ కుమార్, ఏ ఏమ్ వి ఐ ఎం. రవికుమార్, డి సి హెచ్ ఎస్, ఎన్ హెచ్ 216, 216- ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్లు, తదితరులు పాల్గొన్నారు.

జనం కోసం పవన్...పవన్ కోసం మనం

విశాలాంధ్ర - కరప : కరప మండలం గొర్రిపూడి గ్రామంలో జనం కోసం పవన్ కోసం మనం కార్యక్రమాన్ని గ్రామ జనసేన పార్టీ నాయకులు అన్నవరం, యారీష్, రాంబాబు, ఆధ్వర్యంలో నిర్వహించగా ఈ కార్యక్రమానికి పిఏసి సభ్యులు పంతం నానాజి ముఖ్యఅతిథిగా విచ్చేసి ప్రజల వద్దకు వెళ్లి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా నానాజీ మాట్లాడుతూ గొర్రిపూడి గ్రామంలో ఎస్సీ కాలనీకి, అరుంధతీ కాలనీ, మత్స్యకారులు కాలనీలలో ప్రజా సమస్యలు అధికంగా వున్నాయని పంతం నానాజీ తెలిపారు. గ్రామ అభివృద్ధి నిలిచిపోయిందని ప్రజలు చెబుతున్నారని నానాజీ తెలిపారు. ఈ కార్యక్రమంలో భోగి రెడ్డి గంగాధర్, భోగి రెడ్డి కొండబాబు, నాని బాబు, శ్రీను, యాళ్ల పండు, రమేష్, సుబ్బారావు, గాని రాజు, శ్రీనివాస్, కొండ, అర్జున్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయంపై హర్షం

విశాలాంధ్ర - నిడదవోలు: చంద్ర యాన్-3 విజయం పై ఫూలే అంబే డ్కర్ విజ్ఞానకేంద్రం కన్వీనర్ జువ్వల రాంబాబు హర్షం వ్యక్తం చేశారు. భావితర భవిష్యత్ విద్యార్థులతో. ఇస్రో. భారత శాస్త్రవేత్తలకు అభినందనలు తెలిపారు రాంబాబు మాట్లాడుతూ జాబిలిపై విక్రమ్ ల్యాండర్ సురక్షితంగా కాలుమోపిన మహత్తరమైన రోజు దేశంలో శాస్త్రీయ దృక్పథం. హేతుబద్ధతకు లభించిన విజయం అన్నారు. ఆరు దశాబ్దాలుగా నిబద్ధత కఠోర శ్రమ అంకిత భావంతో మన శాస్త్రవేత్తలు చేసిన కృషి ఫలితం అన్నారు. ఈ కార్యక్రమంలో టీ నానీ లెనిన్, సతీష్, లీలా, సరస్వతి కుమార్, రమేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రయాన్ విజయోత్సవ వేడుక

విశాలాంధ్ర-దేవరపల్లి: దేవరపల్లి భాష్యం స్కూల్లో చంద్రయాన్ 3 విజయోత్సవ వేడుకలు నిర్వహించారు. రాకెట్ ఆకృతిలో విద్యార్థులను ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ పేరయ్య నాయుడు మాట్లాడుతూ ప్రపంచ చరిత్రలోనే చంద్రయాన్ 3 విజయోత్సవం స్థిరంగా ఉంటుందని అన్నారు. ఇస్రో చైర్మన్ శాస్త్రవేత్తలు చేసిన కృషి ఫలించిందని అన్నారు. అగ్రదేశాలు అమెరికా రష్యా చైనా దేశాల సరసన భారతదేశం నిలబడిందని అన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీన్ సత్యనారాయణ చాప్స్ ప్రిన్సిపాల్ శబన ఉపాధ్యాయులు విద్యార్థులు భాష్యం స్కూల్ సిబ్బంది పాల్గొన్నారు.

చంద్రయాన్-3 అపురూప విజయం

విశాలాంధ్ర - అనపర్తి : భారతదేశం వైజ్ఞానిక పరంగా సాంకేతికంగా ఎంత బలంగా ఉందో ప్రపంచ దేశాలకు ఇస్రో చాటి చెప్పిందని ఇది సామాన్య విజయం కాదని అపురూప విజయమని రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు నల్లమిల్లి రామ కృష్ణారెడ్డి అన్నారు. గురువారం స్థానిక దేవి చౌక్ నుండి గాంధీ బొమ్మ సెంటర్ వరకు మాజీ ఎమ్మెల్యే నల్లమిల్లి ఆధ్వర్యంలో చంద్రయాన్ -3 విజయోత్సవ ర్యాలీ నిర్వహించారు. అనంతరం గాంధీ బొమ్మ సెంటర్లో కేక్ కట్ చేసి చంద్రయాన్-3 విజయోత్సవ సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కర్రి వెంకటరామారెడ్డి, జిల్లా సాంస్కృతిక విభాగ మండలి అధ్యక్షులు సత్తి దేవదాన రెడ్డి, తేనెల శ్రీను,చిర్ల గంగిరెడ్డి, మామిడిశెట్టి శ్రీను, భోగి రెడ్డి రాధ, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

కాకినాడ పార్లమెంట్‌లో అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర - కాకినాడ : గురువారం ఢిల్లీలో ఓఎన్జిసి సిఎండి అరుణ్ కుమార్ సింగ్ వారిని కాకినాడ పార్లమెంటు సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ మర్యాదపూర్వకముగా కలిసి ఓఎన్‌జిసి నిధులు ద్వారా నిర్మాణ పనులు జరుగతున్న పిఠాపురం ఆర్ఆర్‌బిహెచ్ఆర్ డిగ్రీ కాలేజ్ భవనము నిధులు టెక్నికల్ కారణాల వలన ఆలస్యం అవతున్నయని వెంటనే సమస్య పరిష్కరించాలని కోరారు. కాకినాడ రూరల్‌లో 70వ ఎకరాలలో నూతనముగా నిర్మాణము పూర్తి చేసుకున్న ఓఎన్‌జిసి కాంప్లెక్స్ ప్రారంభోత్సవమునకు రావాలని ఆహ్వానించడం జరిగినది. అలాగే కాకినాడ పార్లమెంటు పరిధిలో ఓఎన్‌జిసి కార్యకలాపాల విషయాలు చర్చించి, గొల్లప్రోలు ప్రభుత్వ జూనియర్ కళాశాల భవన నిర్మాణకు నిధులు మంజూరు చేయాలనీ మరియు వివిధ అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు ఇచ్చి వాటికి సహకరించాలని కోరడమైనది. సిఎస్ఆర్ ఈడి సింగ్ ఇతర అధికారులతో సమీక్ష నిర్వహించి సానుకూలంగా స్పందించారు.